PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 159 | 13 ఆదివారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

## ఢిల్లీ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్

# కీలక భేటీ...

- ఢిల్లీ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్ భేటీ
- ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు
- బ్రిక్స్ అధ్యక్ష పదవికి సహ కరించినందుకు చైనాకు మోదీ ధన్యవాదాలు
- గల్వాన్ ఘర్షణల తర్వాత సంబంధాల బలోపేతమే లక్ష్యంగా సమావేశం



ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల మధ్య శనివారం ఢిల్లీలో కీలక భేటీ జరిగింది. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో భారత్ మండపంలో వీరిద్దరూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించి, బలోపేతం చేసే దిశగా ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.సమావేశం ప్రారంభంలో ప్రధాని మోదీ, షీ జిన్‌పింగ్‌కు సాదరంగా స్వాగతం పలికారు. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలకు చైనా అందించిన మద్దతుపై ఈ సందర్భంగా మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. “మీకు స్వాగతం పలకడం సంతోషంగా ఉంది. బ్రిక్స్ సదస్సులో మీ సానుకూల వైఖరికి ధన్యవాదాలు. ద్వైపాక్షిక సహకారంపై చర్చించేందుకు మనకు ఇప్పుడు మంచి అవకాశం లభించింది” అని మోదీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. ...మిగతా 2 లో...

## రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాసీమ:**

తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్ల డించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామా బాద్ జిల్లాల్లోనిం సూచనలు కనిపి స్తున్నాయి. వీటితో పాటు నల్గొండ, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారా యణపేట, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి.

## ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?.. డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

- మెగా డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌పై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జగన్
- ఏడు దశల తనిఖీ అంటున్నా అక్రమాలు ఎలా జరిగాయని విమర్శ
- నకిలీ ఖోఖో సర్టిఫికెట్లు, జరగని క్రీడాపోటీల అంశాలను ప్రస్తావించిన వైనం
- నియామక ప్రక్రియపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్



ఏపీ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక మెగా డీఎస్సీపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్ల పరిశీలనలో ప్రభుత్వం చెబుతున్న ‘ఏడు దశల వెరిఫికేషన్’ ప్రక్రియపై ఆయన వ్యం గ్యాస్త్రాలు సంధించారు. ఇన్ని దశల తనిఖీలు జరుగుతున్నాయని చెబుతు న్నప్పటికీ, అక్రమాలు వెలుగుచూడటాన్ని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయ అభ్య ర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం తేలికగా వ్యవహరిస్తోందని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.ఈ సందర్భంగా జగన్ కొన్ని నిర్దిష్ట ఘటనలను ఉటంకించారు. కొందరు విజేతల పేర్లు జాబితాలో గల్లంతవడం, కొన్ని సర్టిఫికెట్లు నకిలీవని స్వయంగా ఖోఖో క్రీడా సమాఖ్య అధికారులు చెప్పడం, ఒక అభ్యర్థి పేర్కొన్న క్రీడా ఈవెంట్‌ను తాము అసలు నిర్వహించలేదని నాగార్జున విశ్వవిద్యాలయం స్పష్టం చేయడం వంటి ఉదంతాలను ఆయన ప్రస్తావించారు. “ఇన్ని అక్రమాలు బయటపడుతుంటే, అసలు ఎక్కడ, ఏం వెరిఫికేషన్ చేశారు?” అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇన్ని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నా, ...మిగతా 2 లో...



సాగునీటి

ప్రాజెక్టులపై చంద్రబాబు చొరవను కొనియాడిన కేంద్ర మంత్రి నడ్డా

**ఏపీ ‘సంజీవని’ కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో పరిశీలిస్తామన్న నడ్డా**

**సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సురక్షితంగా ఉందని ప్రశంస**

**‘వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం’ అనే నినాదాన్ని సమర్థించిన కేంద్ర మంత్రి**

## సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు

# చిత్తశుద్ధి అమోఘం

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చిత్తశుద్ధి, పట్టుదల ప్రశంసనీయమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. కేవలం ఆరోగ్య రంగంపైనే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన జలవనరులపైనా ముఖ్యమంత్రికి ఉన్న పట్టు అద్భుతమని ఆయన అన్నారు. శనివారం విజయవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ–నీవా వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు చొరవ రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఈ దిశగా చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పర్యటనకు వచ్చినప్పటికీ, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించడం గమనార్హం. అమరావతి బయో వ్యాలీకి కేంద్రం అండ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయ తలపెట్టిన క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనను జేపీ నడ్డా స్వాగతించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుపై మరింత లోతుగా చర్చించేందుకు, అవసరమైన సూచనలు చేసేందుకు త్వరలోనే కేంద్రం నుంచి ఒక సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతామని వెల్లడించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చేసిన సూచనలు, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయని, వాటిని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ‘సంజీవని’పై ప్రశంసలు.. జాతీయ స్థాయిలో పరిశీలన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘సంజీవని’ కార్యక్రమంపై నడ్డా ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఈ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగని అభివర్ణించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఈ లక్ష్యంతో పనిచేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు సారథ్యంలో ఏపీ సురక్షితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన చేతుల్లో ఉందని జేపీ నడ్డా అన్నారు. చంద్రబాబు ఒక దార్శనికుడని, నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా, విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలోనూ చంద్రబాబు పోషిస్తున్న పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన “వంటిల్లే ఫార్మసీ–ఆహారమే ఔషధం” అనే మాటను నడ్డా తన ప్రసంగంలో పలుమార్లు ప్రస్తావించారు. ఆ మాటలు నూటికి నూరు శాతం నిజమని, ఆరోగ్యానికి అదే మూల సూత్రమని వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే వ్యాధులను దూరం చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## దేశంలోనే తొలిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం: మంత్రి సవిత

- బీసీ రక్షణ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న సవిత
- బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు చంద్రబాబుతోనే సాధ్యమని వ్యాఖ్య
- జగన్ ప్రభుత్వం బీసీలకు ద్రోహం చేసిందని విమర్శ



బీసీల ఆత్మగౌరవ జీవనమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి సవిత స్పష్టం చేశారు. విజయవాడ సమీపంలోన ఉన్న గొల్లపూడి బీసీ భవన్‌లో నిర్వహించిన ‘బీసీ రక్షణ చట్టం’ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు ఆర్థిక, రాంద్రబాబు నాయ ఎకత్వంలోనే సాధ్యపడుతుందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు దేశంలోనే తొలి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో ‘బీసీ రక్షణ చట్టం’ తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. ద

...మిగతా 2 లో...

# చేతులు కలిపిన...



- ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సులో ప్రత్యేక దృశ్యం
- రష్యా, చైనా అధ్యక్షులతో చేతులు కలిపిన ప్రధాని మోదీ
- ఏడేళ్ల తర్వాత భారత్‌లో పర్యటిస్తున్న జిన్‌పింగ్
- ‘న్యూఢిల్లీ డిక్లరేషన్’ ఆమోదించిన బ్రిక్స్ దేశాలు
- గ్లోబల్ సౌత్ పాత్ర పెరగాలని పిలుపునిచ్చిన మోదీ

భారత ఆతిథ్యమిస్తున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఒక ఆసక్తికర సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లతో కలిసి ఉన్న ఒక ఫొటోను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు. “ఢిల్లీలో బ్రిక్స్ సదస్సున ఈ కార్యక్రమంలో ముగ్గురు అగ్రనేతలు ఎంతో స్నేహపూర్వకంగా కనిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత షీ జిన్‌పింగ్ భారత్‌లో పర్యటిస్తుండటం గమనార్హం. ఆయన శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకోగా, పుతిన్ అంతకుముందే శుక్రవారం భారత్‌కు చేరుకున్నారు. ప్రధాని మోదీ పంచుకున్న ఇతర చిత్రాలలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, ఇండోనేషియా అధ ప్రారంభమైంది. ప్రపంచ గమనాన్ని నిర్దేశించడంలో మోదీ తన ప్రారంభోపన్యాసంలో పిలుపునిచ్చారు. వివిధ అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ, శనివారం తెల్లవారుజాము వరకు జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ‘న్యూఢిల్లీ డిక్లరేషన్’కు బ్రిక్స్ దేశాధినేతలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

## పర్యావరణ సంరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దాం

### -తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవిందర్ గౌడ్,వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి

ప్రజాసీమ:

వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ద్యేయంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవిందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశీ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రజనీ రవిందర్ గౌడ్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డిలు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అలాగే ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో సామరస్య పూర్వకంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.రంగుల విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల రసాయనాలతో నీరు కలుషితమై దీని వల్ల వచ్చే అనర్థాలను స్థానిక ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది మెప్మా సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## దేశంలోనే తొలిసారిగా బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నాం: మంత్రి సవిత

మొదటిపేజీ తరువాయి

బీసీలను కులం లేదా వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణకు గురిచేసినా కఠిన శిక్షలు పడేలా జిల్లాల్లో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసి, 2 నెలల్లోనే విచారణ పూర్తిచేసేలా పక్కా నిబంధనలు రూపొందించామని స్పష్టం చేశారు. ఈ చట్టం కోర్టులలో బలంగా నిలబడేలా 156 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకున్నామన్నారు.గత జగన్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి ద్రోహం చేసిందని మంత్రి విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తుందని ప్రకటించారు. అంతేకాకుండా చేతివృత్తుల వారికి ఊతమిచ్చే 'ఆదరణ 3.0' పథకాన్ని కూడా త్వరలోనే అమల్లోకి తెస్తామని హామీ ఇచ్చారు.

## ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు వేగవంతం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

### రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో భేటీ

ప్రజాసీమ:

ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వాణిజ్యపరంగా, వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిపై ఈరో ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఆయన చర్చించారు. ఈ భేటీలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి రక్షణ మంత్రిత్వ శాఖ సంపూర్ణ సమ్మతి తెలిపినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రాజెక్ట్ పురోగతిని వేగవంతం చేసేందుకు రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వాల నుంచి వచ్చే వారంలోగా ఒక్కో నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించామని చెప్పారు. గత ఏప్రిల్ 17న అధికారుల బృందం క్షేత్రస్థాయి స్థలాన్ని పరిశీలించి 2.75 కిలోమీటర్ల రన్‌వే నిర్మాణానికి ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) వద్ద ఉన్న 369.45 ఎకరాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూమిని సేకరించనుందని తెలిపారు. ఇక్కడ ఎయిర్‌ఫోర్స్ శిక్షణా కేంద్రాలు, హ్యాంగర్లతో పాటు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పౌర విమానాల సివిల్ టెర్మినల్, మెయింటెనెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

## మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మేడ్చల్ రామస్వామి ఎన్నిక.

ప్రజాసీమ:

మనోహరాబాద్ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా మేడ్చల్ రామస్వామి అధికారికంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యనారాయణ ఆదేశాల మేరకు అధికారికంగా ప్రకటించారు. వీరితోపాటు తూప్రాన్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా సర్గల వినీత్ కుమార్ ఎన్నికయ్యారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని మనోహ రెస్టారెంట్ వద్ద వీరి ఇరువురికి అధికారికంగా నియామాక పత్రాన్ని రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తాడేపు మహేందర్ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాకు ఇచ్చిన ఈ పదవిని సొంత లాభాపేక్ష కోసం కాకుండా పార్టీకి అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు గరిగే నరసింగారావు, అధికార ప్రతినిధి సత్యనారాయణ, నాయకులు చిట్టి మిల్ల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల నరసింహ, టేక్మాల్ వెంకట్ రెడ్డి, నాగరాజు గౌడ్, మైనార్టీ అధ్యక్షులు జావేద్ పాషా, వెన్నెల్లి కృష్ణ, బక్క శ్రీనివాస్, వి. వెంకట్ రెడ్డి, ఎస్. కిట్టు, రేకల నయాందాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

### -గణేశ్ నవరాత్రుల సందర్భంగా తూప్రాన్ లో శాంతి కమిటీ సమావేశం

### -ముఖ్య అతిథిగా పలు సూచనలు చేసిన తూప్రాన్ డీఎస్పీ నరెందర్ గౌడ్

ప్రజాసీమ:

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఈరోజు తూప్రాన్ పట్టణంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.శాంతి భద్రతలు,మత సామరస్యం,ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు మరియు ఇతర శాఖల అధికారులకు సహకరించాలని కోరారు.ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజనీ రవిందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్,ఎంఆర్వో చంద్రశేఖర్ రెడ్డి,విద్యుత్ శాఖ అధికారులు ఏఈ వెంకటేశ్వరరావు మున్సిపల్ వైస్ చైర్మన్ సమత కాశీ రెడ్డి,కౌన్సిలర్లు రాథోడ్ జైపాల్ నాయక్,బైరం సత్యలింగం,చెలిమెల రాములు, అన్నపూర్ణ నారాయణ గుప్త , సబిత నాగేష్, ఐలేష్ యాదవ్,బొడ్డు రాధా శ్రీనివాస్,చంద అశోక్,మన్నె స్వామి,సత్యనారాయణ,స్వప్న నాగరాజు గౌడ్, జ్యోత్స్న వేణు, వినాయక మండపం కమిటీ సభ్యులు ప్రభుత్వ అధికారులు , పోలీస్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఫుట్ పాస్, జాతీయ రహదారి అక్రమదారులపై-

### పోలీసులు, మున్సిపల్ అధికారులు మెరుపు దాడి

### ఇక మీదట ఫుట్ పాస్ ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తే కేసులు నమోదు

ప్రజాసీమ:

తూప్రాన్ మున్సిపల్ ఆక్రమంగా ఫుట్పాస్, జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న ఆక్రమాణదారులపై పోలీసులు, మున్సిపల్ కమిషనర్ మెరుపు దాడి నిర్వహించారు. ఫుట్పాస్ ను ఆక్రమిస్తే ఇకపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ అన్నారు. జాతీయ రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే ట్రాఫిక్ అంతరాయానికి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్...

మొదటిపేజీ తరువాయి

ఉగ్రవాద నిరోధక చర్యల్లో ద్వంద్వ ప్రమాణాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని ఏ మతానికీ, జాతీయతకూ, నాగరికతకూ లేదా నిర్దిష్ట జాతి సమూహానికీ ముడిపెట్టకూడదని నేతలు పిలుపునిచ్చారు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేవారిని, వారికి మద్దతునిచ్చే వారిని జాతీయ, అంతర్జాతీయ చట్టాల ప్రకారం బాధ్యులను చేసి, న్యాయస్థానం ముందు నిలబెట్టాలని కోరారు. ముఖ్యంగా యువతలో పొంచి ఉన్న తీవ్రవాదాన్ని, రాడికలైజేషన్‌ను ఎదుర్కోవడానికి సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని నొక్కిచెప్పారు. అయితే, ఈ దాడి వెనుక ఏ దేశపు మద్దతు ఉందనే విషయాన్ని ఈ డిక్లరేషన్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. గతంలో 2025 బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లోనూ, టియాంజిన్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులోనూ పహల్గాం ఘటనపై ఇదే తరహాలో ఖండన తీర్మానాలు వెలువడటం గమనార్హం.

## ఢిల్లీ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, జిన్‌పింగ్ కీలక భేటీ...

మొదటిపేజీ తరువాయి

ఈ భేటీకి ముందు ఇరు నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణం కనిపించింది. భారత్ మండపంలో ప్రధాని మోదీ, జీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు పరస్పరం కరచాలనం చేస్తూ చిరునవ్వుతో కనిపించారు. అంతకుముందు, బ్రిక్స్ నేతలకు స్వాగతం పలికే వేదిక వద్ద ఏర్పాటు చేసిన రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయ చిత్రం నేపథ్యం గురించి ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడికి క్లుప్తంగా వివరించారు.2020లో గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత భారత్–చైనా సంబంధాల దెబ్బతిన్న నేపథ్యంలో, వాటిని తిరిగి సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలు నెలకొనడం ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి అత్యంత కీలకమని భారత్ పలుమార్లు స్పష్టం చేసింది. ఇరు దేశాల నేతల వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో కలిసి పనిచేస్తామని చైనా రాయబారి కూడా శుక్రవారం వ్యాఖ్యానించారు.అంతకుముందు, బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్న జీ జిన్‌పింగ్‌కు విమానాశ్రయంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఘన స్వాగతం పలికారు.

## ఆ ఏడు దశల వెరిఫికేషన్ ఏమైంది?..

మొదటిపేజీ తరువాయి

## డీఎస్సీపై ప్రభుత్వాన్ని నిలదీసిన జగన్

డీఎస్సీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వం ఎలా చెప్పగలదని ఆయన ప్రశ్నించారు. ఈ లోపాలే అక్రమాలకు ఆస్కారం కల్పించాయా అని సందేహం వ్యక్తం చేశారు. జరిగిన తప్పులకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో నెలకొన్న పరిస్థితులపై సమగ్రమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.కాగా, మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూనే ఉంది. అయితే, నిబంధనల ప్రకారమే నియామకాలు జరిగాయని, సర్టిఫికెట్ల పరిశీలన పలు దశల్లో పకడ్బందీగా నిర్వహించామని ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. కొన్ని ఆరోపణలపై అధికారులు మీడియా సమావేశాల్లో వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ, తాజాగా జగన్ చేసిన వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చెబుతున్న పారదర్శకతకు, ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలకు మధ్య డీఎస్సీ ప్రక్రియ రాజకీయ వివాదంగా కొనసాగుతోంది.

## ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికైన గంగాధర మహాత్మా జ్యోతి బా పూలె గురుకుల విధ్యార్థులు

ప్రజాసీమ:

కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఆటల పోటీలకు విద్యార్థులను శనివారం ఎంపిక చేశారు. ఈ ఎంపికలో గంగాధర మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు వివిధ ఆటల పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డారని ప్రిన్సిపాల్ బొజ్జ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీనియర్ కబడ్డీ క్రీడాకారులుగా ఆర్ సాయి చరణ్ జి హరికృష్ణ ఎం కృష్ణ ఎల్ రేవంత్ జూనియర్స్ విభాగంలో ఎం రఘు ఎం హర్షిత్ నివాభాగంలో సీనియర్లో బి రణధీర్ అక్షయ్ విజయ్ కుమార్ పి శ్రీ చరణ్ ఎస్ రాకేష్ మరియు జూనియర్ విభాగంలో కోకో దీక్షిత్ ఈ జస్వంత్ అభిషేక్ వంశీకృష్ణ బి రాజేష్ ఎం జశ్వంత్ ఎంపిక చేయబడ్డారని తెలిపారు. పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు రాకేష్ ఆధ్వర్యంలో వీరు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలకు విద్యతో పాటు ఆటలు క్రీడలు ఎంతగానో వారి యొక్క మానసిక మరియు శరీరక లాభాలు కలుతాయని విద్యలో రాణించడానికి ఉత్సాహం చూపిస్తారని కాబట్టి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని మరియు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.



ప్రజాసీమ

# సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు డీజేలకు అనుమతి లేదు

## ప్రశాంతంగా వినాయక నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించాలి: డీసీపీ బి. రామ్ రెడ్డి

**ప్రజాసీమ:**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కోదండ రామాలయంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పెద్దపెల్లిపూర్తి సహకారం అందించాలని,భక్తి, భద్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి, భవిష్యత్తులో అందరూ సంతోషంగా గుర్తుచేసుకునేలా న్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆఫీసులోద్దీన్ రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎస్ ఐ లు, ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. గణేష్ నవరాత్రుల ఉత్సవ సందర్భంగా మండప నిర్వాహకులు పాటించవలసిన నియమాలు:

**గణేష్ వగ్రహం పెట్టిముందు పాటించవలసిన నియమాలు :-**

గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునే మండప నిర్వాహకులు మండపాన్ని వివాదాస్పద స్థలంలో గాని ఇతర మతాలకు చెందిన స్థలాలలో గాని, వాటి ప్రార్ధన మందిరాలకు గాని ప్రక్క ప్రక్కన ఉండరాదు. మండపము రహదారికి అడ్డంగా వేని సామాన్య ప్రజల రాక పోకలకు ఇబ్బంది కలిగించరాదు. మండవించి వర్షాలను దృష్టిలో పెట్టుకొని వర్షపు నీరు మండపంలోకి రాకుండా మండపం లోఁడా నాణ్యమైన వైర్ ఉపయోగించాలి. సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కనెక్షన్ తీసుకోవాలి. నిర్వాహకులు వారి విగ్రహానికి సంబంధించి ఆన్లైన్లో అప్లై చేసి పోలీస్ వారికి సమాచారం అందించాలి.

**గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తర్వాత పాటించవలసిన నియమాలు:-**

మండప నిర్వాహకులు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఇద్దరికి తక్కువ కాకుండా రాత్రింబవళ్లు పర్యవేక్షిస్తూ మండపం లోనే ఉండాలి. ఎ చేస్తారు కాబట్టి వాటి ద్వారా కానీ, ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వల్ల గాని, ప్రమాదాలు మండపం దగ్గర ఎలాంటి ఐజీ పౌండ్ సిస్టం అనుమతించబడదు, ఎవరైనా అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి మండప నిర్వహకులు అన్నదాన/ఇతర పంపిణి కార్యక్రమాలు ఏవైనా ఉంటే చేసిన తర్వాత మున్సిపాలిటీ వారికి సమాచారం ఇచ్చి అక్కడున్న ఉపయోగించిన వస్తువులను వెంట వెంటనే తీసివేయించాలి. మండప నిర్వాహకులు మండపం వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. విగ్రహ నిమర్జనం గణేష్ ఉత్సవ కమిటీ నిర్ణయించిన తేదీ రోజున కచ్చితంగా నిమర్జనం చేయాలి

**గణేష్ నిమజ్జనం రోజు పాటించవలసిన నియమాలు:-**

మండప నిర్వాహకులు నిమజ్జనం రోజు మధ్యాహ్నం రెండు గంసుమారు సాయంత్రం నాలుగు గంటలకు విగ్రహం మండపం నుండి బయలుదేరి వారికి ముందుగా చూపిన, నిర్ణయించిన దారి వెంటవివాదాస్పద వ్యాఖ్యలు (పాటలు, డాన్సులు) చేయరాదు, రంగులు చల్లరాదు మండప నిర్వహకులు గతంలో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకొని కరెంటుకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలి నిమజ్జన ప్రదేశంలో నిర్వాహకులు ఎవరు విగ్రహాన్ని క్రేన్ ద్వరగా విగ్రహాలు నిమజ్జనం అయ్యేలా పోలీసులుకు మరియు నిర్వాహకులకు సహకరించాలి విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి వర్గ విభేదాలు లేకుండా ఎవరైనా విగ్రహం త్వరగా వెళ్లే ప్రయత్నం చేస్తుంటే వారికి దారి ఇచ్చి సహకరించే విధంగా చూడాలి. . నిమర్జన ప్రదేశంలో పోలీసు వారు సూచిస్తున్న, మైక్ ద్వారా చేస్తున్న సూచనలను పాటిస్తూ క్రమపద్ధతిలో సంబంధిత క్రేన్ దగ్గరికి వెళ్లి విగ్రహాన్ని నిమజ్జనం చేయాలి. మండప నిర్వాహకులు పోలీసులు మరియు ఉత్సవ కమిటీ సూచిస్తున్న విధంగా నియమ నిబంధనలను పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు సంతోషంగా, ఆనందదాయకంగా భవిష్యత్తులో అందరు గుర్తుచేసుకునేలా,

# దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు

## ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాసీమ:**

తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖరారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పించన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పించన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కువకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇక గీత, చేనేత, ఫైలిరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పింఛన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త ఫించన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

# బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ...

## తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహణ

## కొండా సురేఖ తొలగింపుపై తలసాని తీవ్ర సెటైర్లు

## సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగానూ వ్యంగ్యాస్త్రాలు

## 100 రోజుల హామీల అమలుపైనా చురకలు

**ప్రజాసీమ:**

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధించింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. బీసీ బిడ్డనైన నేను సీఎం అయ్యాక, ఆమెను కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల ప్రవర్తన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు పట్టుబట్టినందుకు గాను, సెప్టెంబర్ 9న కేటీఆర్ తో సహా 22 మంది ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు నిరసనగానే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ వేదికపై, ప్రభుత్వం చర్చకు అనుమతించని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

# 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

## నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్..

## త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల

**ప్రజాసీమ:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంనోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు. 544 ఖాళీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని అభ్యర్థులు గుర్తించాలని కమిషన్ సూచించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో గతంలో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగదని అభ్యర్థులు గమనించాలి. కొత్త నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అందులో పేర్కొనే పోస్టుల సంఖ్య, అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం వంటి వివరాలను అభ్యర్థులు తప్పనిసరిగా పరిశీలించాలి. కొత్త నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ తన వెబ్‌నోట్‌లో పేర్కొంది.

# మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం

**ప్రజాసీమ:**

హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్ ని పద్మశాలి సంఘం నాయకులు, కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి సంఘం ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరభద్ర అనిల్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్ గూడెం వెంకటరమణ, ఎల్. రమణ, గుండు సుధారాణి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ వలస నీలయ్య, మాజీ సర్పంచ్ మేముని వెంకటటేస్వామి, సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ సర్పంచ్ రామ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులకు, కార్యక్రమంలో పాల్గొన్న కుల బాంధవులకు వొడ్నాల శ్రీనివాస్ కృతజ్ఞతాభినందనలు తెలిపారు.



# సుద్దాలకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం

## సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం

## ఈనెల 22న కరీంనగర్‌లో పురస్కారం ప్రదానం

**ప్రజాసీమ:**

తెలుగు సాహిత్య రంగంలో ప్రముఖ కవి, జాతీయ స్థాయి సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. బుర్ర నర్సమ్మ-లింగారెడ్డి స్మారక తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కారం-2026కు ఆయనను ఎంపిక చేశారు. తెలుగు భాషా సంరక్షణ సంఘం-తెలంగాణ సాహితీ సంస్థ ఏటా ప్రదానం చేస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఈసారి సుద్దాల అశోక్ తేజను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. పురస్కార కమిటీ చైర్మన్, అవార్డు వ్యవస్థాపకుడు కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి, తెలుగు భాషా సంరక్షణ సంఘం-తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. తెలుగు భాష, సాహిత్యానికి విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో తెలంగాణ తెలుగు తేజం పురస్కారాన్ని ఏటా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కవిగా, సినీ గేయ రచయితగా సుద్దాల అశోక్ తేజ తెలుగు భాషకు విశిష్టమైన సేవలు అందిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సామాజిక జీవనాన్ని ప్రతిబింబించే సాహిత్య, సినీ రచనలతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కార ప్రదానోత్సవాన్ని ఈ నెల 22వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్నట్ల అందజేయనున్నారు. తెలుగు భాషకు తెలంగాణ మట్టిబిడ్డలు అందించిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు పురస్కార కమిటీ ప్రతినిధులు తెలిపారు. భాషా పరిరక్షణ, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న రచయితలు, కవులు, సాహితీవేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ పురస్కారాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సుద్దాల అశోక్ తేజ తెలుగు సాహిత్యంతో పాటు సినీ గేయ రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. సామాజిక అంశాలు, తెలంగాణ జీవన విధానం, ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించే అనేక రచనలకు ఆయన కలం అందించారు. ఆయన సాహిత్య, సినీ ప్రస్థానాన్ని గుర్తిస్తూ తెలంగాణ తెలుగు తేజం పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కరీంనగర్‌లో ఈ నెల 22వ తేదీన జరగనున్న పురస్కార ప్రదానోత్సవంతో సుద్దాల అశోక్ తేజకు ఈ గౌరవం అధికారికంగా అందనుంది. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, భాషాభిమానులు, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది.

# మంథనిలో మంత్రి క్యాంపు కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడించిన బీజేపీ నాయకులు

-24గంటల విద్యుత్ ఇస్తామన్న హామీ అమలు చేయాలి

-మంథని విద్యుత్ డిఈ కి వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు, రైతులు

**ప్రజాసీమ:**

బీజేపీ రాష్ట్ర కమిటీ పార్టీ పిలుపు మేరకు, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా శనివారం మంథని పట్టణంలో ని అంబేద్కర్ చౌక్ వద్ద రైతులతో కలసి బీజేపీ నాయకులు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతు గోస కనిపించడం లేదా, 24గం కరెంటు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 7గంటల కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి అర్థం అవుతుందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం లో రైతులు నీళ్ల కోసం ధర్నా చేయడం సిగ్గు చేటని, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. వెంటనే రాజీనామా చేయాలనీ, బీజేపీ పాలిత ప్రాంతాలను చేసి సిగ్గు తెచ్చుకోవాలి అన్నారు వెంటనే రైతులకు 24గంటల నాణ్యమైన కరెంటు అందించాలని లేదంటే మంత్రి క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు అనంతరం విద్యుత్ అధికారులకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపక సత్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నియోజకవర్గ కో కన్వీనర్ నంపెల్లి రమేష్,మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్,కొయ్యడ సతీష్, పగే రంజిత్, కొంద్రు లక్ష్మణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం,సీనియర్ నాయకు రాపర్తి సంతోష్,మట్ట శంకర్, మల్లారపు అరుణ్,చిలువేరు సతీష్, విశ్వాతేజ, సామల అశోక్, భానుప్రకాశ్, తొట్ల రాజు రైతులు , సాదుల రమేష్, జాన్నే శ్రీనివాస్, రాజు,ఓదెలు, వెంకటేష్, రామూర్తి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సంది మార్గమే సరియైన మార్గం

## సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

**ప్రజాసీమ:**

సంది మార్గమే సరియైన మార్గమని సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది అన్నారు. శనివారం మంథని కోర్టు ప్రాంగణం లో జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారం చేసుకొని సమయాన్ని అధా చేసు కోవాలని, దీని ద్వారా తీవ్ర మైన నేరాలకు సంబంధించిన కేసుల త్వరగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, ఏ పీపీ అర్ధ కుమార్, ఎ జిపీ ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు రఘోత్తం రెడ్డి, సువర్ణ చంద్ర శేఖర్, కటకం శ్రీనివాస్, శశి భూషణ్ కాచే,అశోక్ రెడ్డి, వ్యాస్,మంథని ఎస్ఐ సందీప్,బ్యాంక్ అధికారులు, కక్షి దారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



ప్రజాసీమ

# చంద్రబాబు వ్యాఖ్యలు ద్వంద్వ వైఖరికి నిదర్శనం

## - సప్త వ్యసనాల్లో మద్యపానం ఒకటి

## - పేదల పట్ల చిత్తశుద్ధి ఉంటే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రభుత్వమై ఓవైపు మద్యం త్రాగడాన్ని ప్రోత్సాహిస్తూ మరోవైపు ఫించన్ల సొమ్ముతో కొంతమంది తాగుతున్నారని ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు విడ్డూరమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. ఇది ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. సప్త వ్యసనాల్లో మద్యపానం ఒకటని, దీని జోలికి పోవద్దని మహా భారతంలో విదుర దేవుడు అన్నారన్నారు. కల్లు మానండోయ్, కళ్లు తెరవండోయ్ అని జాతిపిత మహాత్ముడు తెలిపారన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 47 ప్రకారం మత్తు పదార్థాలను సేవించడాన్ని ప్రభుత్వాలు నియంత్రించాలని స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తూ మద్యపాన నిషేధం అమలు సాధ్యం కాదని సాకు చూపుతూ ప్రభుత్వాలే మద్యం అమ్మకాలను ప్రోత్సాహించడం నీచమైన సాంప్రదాయం అని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. సౌదీ అరేబియా, ఇరాన్, లిబియా, కువైట్, యెమెన్ వంటి దేశాల్లో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తున్నప్పుడు దేశంలో, రాష్ట్రంలో ఎందుకు చేయలేమని తులసిరెడ్డి ప్రశ్నించారు. గుజరాత్ లో 1960, బిహార్ లో 2016 నుంచి సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు. మిజోరం, నాగాలాండ్, లక్ష దీవుల్లో సైతం సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ లో కూడా అనేక సంవత్సరాల పాటు మద్య నిషేధం అమల్లో ఉందన్నారు. ఈ నేపథ్యంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. మద్యం ఆదాయం లేకపోతే ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని చెప్పడం కేవలం అపోహ మాత్రమే అన్నారు. మద్యం సేవించకపోతే ఆ వ్యక్తి, ఆ కుటుంబం కొనుగోలు శక్తి గణనీయంగా పెరుగుతుందని, దీని వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయానికి మించి ఆదాయం వస్తుందని తులసిరెడ్డి వెల్లడించారు. దీనికి గుజరాత్ రాష్ట్రమే మంచి ఉదాహరణ అన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని, మండలానికి నాలుగు మద్యం షాపులు 40 బెల్ట్ షాపులు అన్న విధంగా మద్యం పాలసి తయారైందన్నారు. దీనికి డ్రగ్స్,



గంజాయి తోడైయే శాంతి బధ్రతల సమస్య ఏర్పడుతోందన్నారు. పేదల పట్ల ప్రజల సంక్షేమం పట్ల చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మద్యం షాపులను అక్టోబర్ 1 నుంచి వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు లైసెన్సులు పొడగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన 2026-27 మద్యం పాలసీ మార్గదర్శకాలను ఉప సంహరించు చేసుకోవాలని తులసిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, వెంకటేష్, రామాంజనేయ రెడ్డి, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, బద్రీ, రాఘవయ్య, రమణ, నాగరాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన సంబరాలు

## - తరలివచ్చిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు

## - హాజరైన మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.ఘునాథ్ రెడ్డి





**మదనపల్లె (ప్రజా సీమ) :**

నిమ్మనపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాజంపేట పార్లమెంటు హ్యాట్రిక్ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. నిమ్మనపల్లి బస్టాండ్ వద్ద మండలంలోని వైసీపీ ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య కార్యకర్తల సమక్షంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ నిర్వహించారు.కార్యకర్తలకు కేక్ పంచిపెట్టి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ,నిత్యం సుఖసంతోషాలు ,ఆయురారోగ్యాలతో మిథున్ రెడ్డి జీవించాలని వారు కోరుకున్నారు.ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడిగా,మూడు పర్యాయాలు రాజంపేట పార్లమెంట్ నుండి రాజకీయంగా గట్టి ఉద్దండులను ఓడించి ఎంపీగా మూడుసార్లు లోకసభలో అడుగుపెట్టిన ఘనత మిథున్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంపీగా కోట్లాది రూపాయలతో రహదారులు,ప్రభుత్వ భవనాలు,ఇరిగేషన్,వ్యవసాయ,ఆరోగ్య,విద్యుత్,రవాణా రంగాలను అభివృద్ధి చేశారని తెలియజేశారు.ప్రజాప్రతినిధిగా మరింత కాలం సేవ చేసేలా భగవంతుడు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని మయూరి రఘునాథ్ రెడ్డి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,నిమ్మనపల్లి మండలం కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,కే.రెడ్డి శేఖర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,బి.నాగభూషణ్ రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,ఎర్రయ్య,దయాకర్ రెడ్డి,శశిధర్ రెడ్డి,రమణారెడ్డి,చందు,యోగానంద రెడ్డి,రా మారావు రెడ్డి,భాస్కర్, నవాజ్,గౌస్ ,రెడ్డి భాస్కర్,రాజగోపాల్,ఉదయ్ శేఖర్ రెడ్డి,పులి వెంకటరమరెడ్డి,శివారెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,నాగరాజ్, మాధవరెడ్డి, మహదేవరెడ్డి, నరేంద్ర రెడ్డి,ఉషారాణి, విజయ భాస్కర్ రెడ్డి,దొర,సతీష్ కుమార్ రెడ్డి,చిలక కృష్ణారెడ్డి,రవికుమార్ రెడ్డి,గోపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, గడ్డం నరసింహ రెడ్డి,షావలి,బి.శ్రీనివాస్ రెడ్డి,బి.మోహన్ రెడ్డి,ము ష్టూరు లక్ష్మన్న, కోటి రెడ్డి.బి. సుధాకర్,బొట్రం రమణ,కుజు,సీనా,రఫీ,కిట్ట,రవి,గంగాధర, శంకర,పులి,ఈ.నాగరాజ,నాగార్జున,ఆటో రెడ్డి,చిన్న రెడ్డి పారేసి,నరసింహులు ,ధోని,కదిరప్ప,జయ కుమార్.రఘునాథ్ రెడ్డి,ఎస్సాని రెడ్డెన్న,ఎల్ఐసి రెడ్డి శేఖర్ రెడ్డి,ఖా దర్ ఖాన్,రవితేజ, దాము,ప్రకాష్,జెపి సర్దార్,గుర్రప్ప,ముక్క సీన్,మూల రెహమాన్ షరాఫత్,అస్లాం ఫేక్ సుదర్శన్ రాజు,కోటకింద ఈశ్వర,హోటల్ రఫీ,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీలు పెడుతున్నా.. పరిష్కారాలు రావడం లేదు!"

## పిఠాపురం 'పాడ' కార్యాలయ పనితీరుపై స్వచ్ఛంద సంస్థలు, ప్రజల ఆగ్రహం





**పిఠాపురం : (ప్రజా సీమ )**

పిఠాపురం పట్టణంలోని శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో "మన ఊరు మన బాధ్యత" స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురంలోని "పాడ" కార్యాలయం పనితీరుపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం పిఠాపురంలో "పాడ" కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అయితే ప్రజలు సమర్పిస్తున్న ఆర్జీలకు ఆశించిన స్థాయిలో పరిష్కారాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కాకపోయినా మూడు రోజుల్లో ఆన్‌లైన్‌లో ఆర్జీని క్లోజ్ చేయాలంటూ అధికారులు సంతకాలు చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఎన్ని ఆర్జీలు సమర్పించినా సమస్యలు పరిష్కారం కాకపోవడానికి ప్రశ్నించే నాయకత్వం లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిఠాపురంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి, నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని అక్కడ అందుబాటులో ఉంచాలని వారు కోరారు. అలాగే నెలకోసారి లేదా రెండు నెలలకోసారి ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులోకి వచ్చి వారి సమస్యలను స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. ఆగస్టు 15న కాకినాడలో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో పిఠాపురం అభివృద్ధికి రూ. 1,000 కోట్లతో ప్రణాళికలు చేపడతామని పవన్ కళ్యాణ్ ప్రకటించడం సంతోషకరమని పేర్కొంటూ, ఆ అభివృద్ధి ప్రణాళికలను పిఠాపురం ప్రజలకు స్వయంగా వివరించాలని కోరారు. ప్రతి నెలా నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆ వివరాలను ప్రజలకు తెలియజేస్తే ప్రభుత్వంపై మరింత నమ్మకం, ధైర్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో "మన ఊరు మన బాధ్యత" స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కొండేపూడి శంకరరావు, కార్యదర్శి అల్లవరపు నగేష్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త పెమ్మరాజు సత్య రామచంద్రరావు, సీపీఎం నాయకులు కోనేటి రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ మోహిది, మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు ఈగల త్రిమూర్తులు, బీజేపీ నాయకులు సూర్యనారాయణ, గరగా వీరబాబు, మున్సిపల్ కాంట్రాక్టర్ దాసరి కృష్ణ, తోట ప్రసాద్, లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కరుణ్ రాజుతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకున్ని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## - ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా

**వేంపల్లె ప్రజాసీమ:**

ఈనెల 14 నుంచి గణేష్ ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయకున్ని భక్తీ శ్రద్ధలతో పూజీంచి, పర్యావరణాన్ని కాపాడుదామని ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా పిలుపునిచ్చారు. శనివారం మట్టి వినాయకుడి విగ్రహా అమ్మకాల దుకాణాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టితో తయారు చేసిన వినాయకున్ని పూజించి, అంతే భక్తీ శ్రద్ధలతో నిమజ్జనం చేసేలా తమ పిల్లలకు సూచనలు ఇవ్వాలని తల్లిదండ్రులకు కోరారు. కుటుంబ సభ్యులతో కలిసి వినాయక చవితి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతి ఒక్కరికీ ముందస్తు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# పరిశ్రమ సందర్శనలకు మిట్స్ యాజమాన్యం ప్రోత్సాహం

## - సెంటర్ ఫర్ రిలయబిలిటీ సంస్థను విజిట్ చేసిన విద్యార్థులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని ఈసిఈ విభాగానికి చెందిన మూడో సంవత్సరం చదువుతున్న బీటెక్ విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా శనివారం చెన్నైలోని ఎలక్ట్రానిక్స్ టెస్ట్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఇటీడీసీ) మరియు సెంటర్ ఫర్ రిలయబిలిటీ సంస్థను సందర్శించారు.ఈ సందర్శనలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్శనలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్ పరికరాల పరీక్షలు,కాలిబ్రేషన్,నాణ్యత హామీ,విశ్వసనీయత పరీక్షలు,ప్రయోగశాల విధానాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు.ఎస్‌టీక్యూసీ డైరెక్టరేట్ సెంటర్ ఫర్ రిలయబిలిటీ సంస్థకు చెందిన సైంటిస్ట్ డి శుభం కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరిశ్రమల్లో ఉత్పత్తుల నాణ్యత,భద్రత,పనితీరు,విశ్వసనీయతను నిర్ధారించడంలో టెస్టింగ్,కాలిబ్రేషన్,క్వాలిటీ అష్యూరెన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.భవిష్యత్తు రోజుల్లో స్మార్ట్ ఎలక్ట్రానిక్స్,ఇండస్ట్రీ 4.0,స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్,ఎలక్ట్రిక్ వాహనాలు,అంతరిక్ష సాంకేతికత,వైద్య పరికరాలు వంటి రంగాల్లో ఎలక్ట్రానిక్స్ నిపుణులకు మరింత డిమాండ్ పెరుగుతుందన్నారు.అనంతరం విద్యార్థులు ఎలక్ట్రో టెక్నికల్ ల్యాబొరేటరీ,క్వాలిటీ అష్యూరెన్స్ విభాగం,టెంపరేచర్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీ,ఎక్విప్‌మెంట్ ల్యాబొరేటరీలను సందర్శించి అక్కడ నిర్వహించే వివిధ పరీక్షలు,కాలిబ్రేషన్ ప్రక్రియలు,పరికరాల నాణ్యత పరిశీలన,విశ్వసనీయత నిర్ధారణ విధానాలను పరిశీలించారు.ఈ పారిశ్రామిక సందర్శనలో ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ అనురాగ్ కుమార్ పాండే,అసిస్టెంట్ ప్రొఫెసర్,జి.చరణ్ కుమార్,అసిస్టెంట్ ప్రొఫెసర్,ఎస్.ఆయేషా భానుమరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# అన్నమయ్య జిల్లా మైనార్టీ కార్యదర్శిగా షేక్ కరీముల్లా..

**కలకడ ప్రజసీమ :**

వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా మైనార్టీ కార్యదర్శిగా షేక్ కరీముల్లా గుర్తింపు లభించిన నేపథ్యంలో ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత మరింత పెరిగిందని అన్నమయ్య జిల్లా మైనార్టీ విభాగం నాయకులు పేర్కొన్నారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, మైనార్టీల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కలకడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మైనార్టీ విభాగం నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ గుర్తింపు తమకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను కలిగించిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, సామాజిక భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పదవి ఇచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డికి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి షేక్ కరీముల్లా కృతజ్ఞతలు తెలియజేశారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు:జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కడింశెట్టి దొంగయ్య (ఎం.పీ.పీ.ఎస్., ఏపీ మల్లవరం), దాసం శ్రీనివాసు (ఎం.పీ.పీ.ఎస్., ఈబీసీ గొల్లప్రోలు)లను శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఎం.డీ.ఓ శ్రీ ఎన్. సెలట్ రాజు, మండల విద్యాశాఖ అధికారులు వెన్నా శ్రీనివాసరావు, బొడ్డేటి వెంకట శివప్రసాద్ తదితరులు ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, వారి చిత్రాలతో కూడిన మెమొంటోలతో సత్కరించారు. విద్యారంగానికి వారు అందించిన విశేష సేవలను అధికారులు, ప్రధానోపాధ్యాయులు అభినందించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సీహెచ్. సూరిబాబు, మేడసాని వి. సత్యనారాయణ, ఏ. సీతారామరాజు, బీ. నాగబాబు, జీఎస్ఎన్. మూర్తి, సీహెచ్. గంగాధర్, ఈ. గోవిందరాజులు, దాడి పద్మనాభం, ఓ. పాపారావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# పీఓపి విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

## - ప్రజలకు మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ప్రజలకు సూచించారు.ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం,కడప వారి ఆధ్వర్యంలో శనివారం మదనపల్లె పట్టణంలోని రెడ్డప్ప నాయుడు కాలనీలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొని భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సహజసిద్ధమైన రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు.వినాయక చవితి సందర్భంగా రసాయన రంగులు,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాలని కోరారు.ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,పర్యావరణహిత పద్ధతుల్లో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సుధా,అధికారులు,సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# వినాయక చవితి పండుగ సందర్భంగా రేపు గ్రీవెన్స్ రద్దు

## - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సోమవారం (సెప్టెంబర్ 14వ తేదీ) ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఆ రోజు మదనపల్లెలోని జిల్లా ఎస్పీ కార్యా లయంలో ప్రతి వారం నిర్వహించే గ్రీవెన్స్ (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం) రద్దు చేయడం జరిగిందని,అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.అదేవిధంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# రాజీవ్ నగర్ కాలనీ లో విషాదం.. రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**పీలేరు ప్రజాసీమ:**



పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందాడు. రైల్వే సిబ్బంది మృతదేహాన్ని గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు మృతదేహాన్ని పరిశీలించి వివరాలను సేకరిస్తున్నారు.మృతుడి తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు రైల్వే పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

# ప్రజల సొమ్మును కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

## - కార్పొరేట్లకు రూ.16 లక్షల కోట్లు ప్రధాని రుణమాఫీ

## - ఎవరెవరికి రుణమాఫీ చేశారో వివరాలు వెల్లడించాలి

## - మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

బ్యాంకులను జాతీయం చేసిన అనంతరం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రూ.16 లక్షల కోట్లు బ్యాంకు రుణాలను కార్పొరేట్లకు మాఫీ చేయడం జరిగిందని మాజీ కాంగ్రెస్ పార్టీ కేంద్రమంత్రి,మాజీ ఎంపీ చింతా మోహన్ ఆరోపించారు. శనివారం మదనపల్లె పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ రైతులను అదుకోవడానికి రైతు రుణమాఫీ చేస్తే నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్లకు మాత్రమే రుణమాఫీ చేసిందని ఎద్దేవా చేశారు.ఎవరైతే 100 కోట్లకుపైగా అప్పులు తీసుకుని,తిరిగి చెల్లించలేక పోయారో,ఎన్.పి.ఎలు అయిన వారందరి రుణమాఫీ చేశారన్నారు.16 లక్షల కోట్ల రుణమాఫీ ఎవరికి చేశారో వారి పేర్లు,వివరాలను ప్రకటించాలని భారత ప్రధానిని మరియు కేంద్ర ఆర్థిక మంత్రిని డిమాండ్ చేశారు.రుణమాఫీ చేసిన వారిలో ఏఏ కేటగిరీకి ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో చెప్పాలని కోరారు. రాయలసీమలో రైతాంగం కరువుతో అష్టకష్టాలు పడుతూ ఉన్నారని,వారిని ఆదుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మరోవైపు నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీంతో ప్రజల ఇబ్బందులను గుర్తించి ధరలు అదుపు చేయాలనే కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు ఆర్థిక సహాయం అందించడానికి,రాజ్యాంగం లో పొందుపరిచిన,ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ ను గడిచిన 12 సంవత్సరాల కాలంగా రాష్ట్రంలో టిడిపి,వైసిపిలు మూసివేశారని



విమర్శించారు.ఏపీకి పోరుగును ఉన్న తెలంగాణ,కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల్లో ఎస్సీ కార్పొరేషన్ అమల్లో ఉన్న ఏపీలో మాత్రం లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.దీనికి చంద్రబాబు నాయుడు,జగన్మోహన్ రెడ్డిలే కారణమని పేర్కొన్నారు.భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్ స్థానాలను ఎనిమిది వందలకు పెంచాలన్న నిర్ణయం లోప భూయిష్టమని,ఇది దేశానికి ప్రమా దాన్ని తెచ్చిపెడుతుందన్నారు.ఇందుకు ఎగస్టులోవేసియానే నిదర్శనమని గుర్తుచేశారు.ఈ సమావేశంలో మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,విశ్రాంత ఎంఈఓ బండపల్లి ఈశ్వరయ్య,నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాకు 103 కొత్త ఎలక్ట్రిక్, సీఏజీ బస్సులు

## జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శశిభూషణ్

**పీలేరు ప్రజాసీమ :**

రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా 1,450 ఎలక్ట్రిక్, సీఏజీ బస్సులు రానున్నాయని, అన్నమయ్య జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శశిభూషణ్ తెలిపారు. శనివారం ఆయన పీలేరు ఆర్టీసీ డిపో, గ్యారేజ్, బస్టాండ్, పరిసరాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాకు రెండవ విడతలో కొత్తగా 103 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. వాటిలోమదనపల్లె డిపోకు 50, రాయచోటి డిపోకు 53 బస్సులు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మూడో విడతలో పీలేరు డిపోకు కూడా కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలో స్త్రీశక్తి పథకానికి మహిళల నుంచి విశేష స్పందన లభిస్తోందని శశిభూషణ్ తెలిపారు. గత నెల వరకు జిల్లాలో 4.15 కోట్ల మంది మహిళలు ఈ పథకం ద్వారా ప్రయాణం చేసినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి రూ.161 కోట్లు నిధులు అందినట్లు వివరించారు. పథకాన్ని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకున్న పీలేరు ఆర్టీసీ డిపోకు ప్రథమ స్థానంలో గుర్తింపు లభించిందన్నారు. పీలేరు డిపో పరిధిలో స్త్రీశక్తి పథకం ద్వారా 1.30 కోట్ల మంది మహిళలు ప్రయాణించగా, డిపోకు రూ.38.32 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. దివ్యాంగుల ఉచిత ప్రయాణ పథకం ద్వారా 8ద్వారా ఇప్పటివరకు 4.83 లక్షల మంది ప్రయాణించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి రూ.1.92 కోట్లు నిధులు అందినట్లు వెల్లడించారు. జిల్లా పరిధిలో ప్రస్తుతం 370 ఆర్టీసీ బస్సులు, 129 అద్దె బస్సులు కలిపి మొత్తం 499 బస్సులు నడుస్తున్నాయని శశిభూషణ్ తెలిపారు. 2027 మార్చి నాటికి 15 ఏళ్ల కాలపరిమితి పూర్తిచేసుకున్న 83 బస్సులను స్క్రాప్ చేయాల్సి ఉంటుందని



చెప్పారు. ఇందులో ఒక్క పీలేరు డిపో పరిధిలోనే 28 బస్సులు స్క్రాప్ కానున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతిరోజూ బస్సులు సుమారు 19.70 లక్షల కిలోమీటర్ల మేర తిరుగుతున్నాయని, తద్వారా రూ.9.42 కోట్ల ఆదాయం సమకూరుతున్నట్లు తెలిపారు. గత నెల వరకు జిల్లాలో ఈపీకే (ఎర్నింగ్స్ పర్ కిలోమీటర్) రూ.47.83గా, ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) 83 శాతంగా నమోదైందన్నారు. రోడ్డు ప్రమాదాల రేటును 0.05 శాతానికి పరిమితంమైనట్లు పేర్కొన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని జిల్లా ప్రజా రవాణా అధికారి తెలిపారు. బస్టాండ్లలో మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, ఫ్యాన్లు, ప్రయాణికులు కూర్చునేందుకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరచడం వంటి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఆర్టీసీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్ఎండీ రోషన్, ఎంఎఫ్ ఫణిభూషణ్ నాయక్, ఆర్టీసీ ఉద్యోగుల సంఘాల నాయకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యంత ప్రజాదరణ కలిగిన నేత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

## - పెద్దఎత్తున అన్నదానం,రక్తదాన కార్యక్రమాలు

## - అర్ధరాత్రి వరకు కొనసాగిన జన్మదిన వేడుకలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి వరకు బఅంగరంగ వైభవంగా జరిగాయి.ముఖ్యంగా వైకాపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి రాఘవరెడ్డి,బీసీ కమిషన్ మెంబర్ జన్నె శేషాచలపతి నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్ బాబుల ఆధ్వర్యంలో పట్టణంలోని అవెన్యూ రోడ్డు నందు గల వైసిపి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా కొత్తపల్లిలో మహేష్ బాబు నివాసం వద్ద కేక్ కట్ చేసి అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హాజరు కాగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డి తనదైన ముద్రవేశారన్నారు.మదనపల్లి - పీలేరు నాలుగు వరుసల రహదారి నిర్మాణం పూర్తి కావడానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు.ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గానికి ప్రభుత్వ వైద్య కళాశాల,కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని తీసుకురావడంలో ఆయన కృషి అమోఘమని కొనియాడారు.తన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నుంచి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ఎంపీ అతిచిన్న వయసులో మూడుసార్లు ఎంపీగా విజయం సాధించి ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తు న్నారని ప్రశంసించారు.వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డితో సత్సంబంధాలు కలిగి ఉండి,పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారన్నారు.ప్రజాసమస్యల పరిష్కారం,పార్టీ నాయకులు,కార్యకర్తల శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమిస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ,భవిష్యత్తు లో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసీమ

# బద్వేలు లో నూతన బజాజ్, చీ 160 పల్సర్ బైకును ప్రారంభించిన మంచూరి







**సిద్ధవటం ప్రజా సీమ**

బద్వేల్ పట్టణంలో శ్రీ రాజ మోటార్స్ వారి ఆహ్వానం మేరకు నూతనంగా బజాజ్ పల్సర్ చీ160 బైకును శనివారం సాయంత్రం ప్రారంభించిన బద్వేల్ నియోజవర్గ టిడిపి ఇంచార్జ్, కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ , మంచూరి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం సాయంత్రం పల్సర్ చీ 160 బైక్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో చైర్మన్, దారపునేని దశరథ రామానాయుడు, (దశ ) శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జేంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు , భాకరాపేట టిడిపి యువ నాయకులు దుర్గా ప్రతాప్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, పలువురు ప్రముఖులు షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలి

**(ప్రజా సీమ) :**

ఎర్రవెల్లి, గోకారం, ఉల్పర, అజిలాపూర్ గ్రామాలను ముంపు నుంచి కాపాడాలి పాలమూరు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జేఏసీ పోరాటం నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ పార్కులో ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సాధన సత్యాగ్రహ దీక్ష రైతులు, ప్రజాస్వామికవాదుల సహకారంతో విజయవంతమైంది. జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, రాఘవాచారి, నాగం శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు పాలమూరు ప్రాజెక్టులు, రైతుల సమస్యలపై సోయి లేదా అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాకు నీటి తరలింపు పేరుతో పాలమూరు రైతులకు అన్యాయం జరుగుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు ప్రాంతంలోని రైతులు, గ్రామాలు నష్టపోయే పరిస్థితిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఎర్రవెల్లి, గోకారం, ఉల్పర, అజిలాపూర్ గ్రామాలను ముంపునకు గురిచేసే చర్యలను వెంటనే నిలిపివేసి, ఆయా గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రొఫెసర్ కోదండరాం సంఘీభావం జల సాధన సత్యాగ్రహ దీక్షకు తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం ఫోన్ ద్వారా సంఘీభావం తెలిపారు. పాలమూరు జిల్లా రైతాంగం నీటి హక్కుల కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం న్యాయమైనదని ఆయన పేర్కొన్నారు. రైతుల హక్కులు, పాలమూరు ప్రాంతానికి న్యాయం జరిగేలా విధాన మండలిలో ఈ అంశంపై ఖచ్చితంగా మాట్లాడి న్యాయం కోసం కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. అజిలాపూర్‌కు పాదయాత్ర డిండి ప్రాజెక్టు పనుల వల్ల ముంపు ముప్పును



ఎదుర్కొంటున్న గ్రామాల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఉల్పర నుంచి అజిలాపూర్ వరకు పాదయాత్ర నిర్వహించేందుకు జేఏసీ సిద్ధమవుతోంది.పాలమూరు రైతాంగం హక్కుల కోసం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.జల సాధన సత్యాగ్రహ దీక్షకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన వేలాది మంది రైతులకు, ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి, వంగ లక్ష్మణ్ గౌడ్, సదానందం గౌడ్, కానుగు జంగయ్య, చెన్నకిష్టయ్య, బెక్కెం జనార్ధన్, తిమ్మప్ప, శ్రీనివాస్ నాయక్, టిజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బొంకూరి కైలాసం తప్పుడు ఆరోపణలపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**(ప్రజా సీమ) :**



దళిత,బహుజన,అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధుపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని సంఘం జాతీయ, రాష్ట్ర నాయకు లు తీవ్రంగా హెచ్చరించారు. అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న బొంకూరి కైలాసం అక్రమాల చిట్టాను ఆధారాలతో సహా త్వరలోనే బయటపెడతా మని స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, జిల్లా అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ లు పాల్గొని మాట్లా డుతూ 50 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘానికి రిజిస్ట్రేషన్ లేదంటూ బొంకూరి కైలాసం చేస్తూన్న ప్రచారం పచ్చి అబద్ధమని నాయకులు కొట్టిపారేశారు. తమ సంఘం 103/77 రిజిస్ట్రేషన్ నంబర్‌తో చట్టబద్ధంగా రూ. 30 లక్షలు తీసుకున్నారనడంలో ఎలాంటి నిజం లేదని, ఆ భవనానికి సంబంధించిన రెండు ఒరిజినల్ డాక్యుమెంట్లు అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వద్ద భద్రంగా ఉన్నాయని వివరించారు. లీగల్ ప్రామాణికత కలిగిన సంఘంపై, నిస్వార్థంగా పనిచేస్తున్న బొంకూరి మధుపై లేనిపోని నిందలు వేస్తూ, పెద్దపల్లికి రావద్దం టూ బెదిరింపులకు గురిచేయడం కైలాసం కుట్రపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డా రు. గోదావరిఖని పట్టణంలోని ఓల్డ్ అశోక్ టాకీస్ వద్ద అడ్డకూలీగా, తాపీ మేస్త్రిగా జీవితాన్ని ప్రారంభించిన బొంకూరి కైలాసం, సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతోనే దళిత నాయకుడి అవతారమెత్తా డని నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మ హనీయుల ఆశయ సాధన పేరుతో సంఘాన్ని అడ్డం పెట్టుకుని అనేక అక్రమాలకు పాల్పడుతు న్నాడని ఆరోపించారు. ప్ర భుత్వ ఉద్యోగాలు పెట్టిస్తానని నమ్మబలికి గుండారం గ్రామానికి చెందిన పలువురు మహిళల నుండి డబ్బులు వసూలు చేశాడని, ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకుని ఇప్పటివరకు ఎంతో మంది వద్ద వసూళ్లకు పాల్పడిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే ఆ చిట్టానంతా బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, కైలాసం నడుపుతున్న సంఘానికి ఎలాంటి రాష్ట్ర లేదా జిల్లా కమిటీలు లేవని, కేవలం భయభ్రాంతులకు గురిచేసేందుకే ఆ పూటకు కొంతమందికి డబ్బులిచ్చి ప్రెస్ మీట్లలో కూర్చోబెట్టు కుంటున్నాడని ఎద్దేవా చేశారు.సంఘం ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, కావాలని అభాసుపాలు చేయడానికి ప్రస్లలో కేసులు పెడతామని, లీగల్‌గా కూడా ముందుకు వెళ్తామని వెల్లడించారు. విలేకరుల సమావేశం అనంతరం నాయకులు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నరేష్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. కైలాసంపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో, పోలీసులు అతనిపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం, జిల్లా కో-కన్వీనర్లు ఆకునూరి బాల అంకుష్, ఇంటిబిల్లి రవీంద్ర కుమార్, గొట్ట లింగయ్య, నక్క శంకర్, పొనుగంటి రాజనర్సు, బొచ్చు శంకర్, పానుగంటి రాజలింగంలతో పాటు వివిధ మండలాల అధ్యక్షులు కాంపల్లి జీవన్ కుమార్, బొల్లి నందయ్య, నిర్భట్ల రాజయ్య, బొసెల్లి మహేష్, కుక్క అశోక్, ఉప్పులేటి పవన్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్‌ను కలిసిన పాలకుంట శ్రీనివాసులు

**పీలేరు ప్రజాసీమ:**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సాంఘిక, గిరిజన, బీసీ, మైనారిటీ, మహిళా అభివృద్ధి--శిశు సంక్షేమ శాఖల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వ ప్లీడర్ గౌరవ ఉండ్రాజవరపు కనక రాజు గారిని హైకోర్టు లో ఆయన చాంబర్‌లో ఏపీ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల్లో న్యాయం, సంక్షేమ పథకాల అమలు, విద్య--ఉపాధి అవకాశాలు, గిరిజన ప్రాంతాల మౌలిక సమస్యలు, అలాగే బీసీ, మైనారిటీ,మహిళలు--చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలపైచర్చించారు.ఈ భేటీలో ఎండిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య, గిరిజన యానాది సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్ పాల్గొన్నారు.




# ఆదర్శ్ కళాశాలలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని శనివారం మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించాలనే సందేశాన్ని విద్యార్థులు, ప్రజలకు అందించారు.
ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం. సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది.







# ట్రాఫిక్ సీఐ చాంద్ బాషాను కలిసిన జనసేన నేత అడపా సురేంద్ర

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె ట్రాఫిక్ సీఐ చాంద్ బాషాను జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా సీఐ చాంద్ బాషాకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఇరువురు మర్యాదపూర్వకంగా సమావేశమై మదనపల్లె పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ప్రజల భద్రత,పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసుల సేవలు అభినందనీయమని అడపా సురేంద్ర పేర్కొన్నారు.అనంతరం సీఐ చాంద్ బాషా మాట్లాడుతూ మదనపల్లెలో ట్రాఫిక్ ప్రధాన సమస్య అని,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలు సైతం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సురేంద్రతోపాటు యువ నాయకులు నరేంద్ర,అజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

## దేవా వరప్రసాద్ ని కలిసిన జనసేన నేత శ్రీరామ రామాంజనేయులు

### - స్థానిక సంస్థల సమాయత్తంపై ఇరువురి మధ్య చర్చ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జనసేన పార్టీ రాజంపేట - కడప స్థానిక సంస్థల ఎన్నికల కో-ఆర్డినేటర్,రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ ని మదనపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గానికి సంబంధించిన రాజకీయ పరిస్థితులు,పార్టీ సంస్థాగత బలోపేతం,స్థానిక నాయకులు-కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.అలాగే,రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి,పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లోకి మరింత విస్తృతంగా వెళ్లేందుకు అనుసరించాల్సిన కార్యాచరణపై కూడా చర్చించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.



## టిడిపి నాయకుడుని బిటెక్ రవి పరామర్శ

**వేంపల్లె ప్రజాసీమ:**

ఇడుపులపాయ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు పిపి చెంద్రాయుడిని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పరామర్శించారు. పిపి చెంద్రాయుడు అనారోగ్యంతో ఉండడంతో సర్జరీ చేసుకొని ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆయన శనివారం చెంద్రాయుడుని పరామర్శించారు. అలాగే ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం బాగా చూసుకోవాలని ఎలాంటి సహకారం కావాలన్నా తనకు వెంటనే ఫోన్ చేయాలని భరోసానిచ్చారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలపై కూడా అడిగి తెలుసుకున్నారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబత్ర, గండి ఛైర్మన్ వెంకటస్వామి, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, వీరన్నపల్లి బాషా, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.



## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### సిద్ధవటం ఎస్సై పి హారిక

**సిద్ధవటం ప్రజా సీమ**

కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామసభ నిర్వహించారు సిద్ధవటం మండలంలోని మిట్టపల్లి గ్రామంలో మండల ఎస్సై హారిక మాట్లాడుతూ వినాయక చవితి పండగ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంతత వాతావరణం లో జరుపుకోవాలని అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు రాబోయే స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ఎన్నికలు మరియు పండగ వేడుకలు ప్రశాంతతమైన వాతావరణం లో నిర్వహించుకోవాలని సూచించారు అనంతరం మండల ఎస్సై హారిక కు టిడిపి నేత చెంచయ్య నాయుడు మరియు గ్రామ ప్రజలు ఘనంగా శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## 100 మంది కూలీలు కాగితాలపైనేనా...? 70 మందితోనే పని.. బిల్లులు మాత్రం ఫుల్‌నా...!

### సింగరేణి ఎస్ఎంఎస్ ప్లాంట్‌లో 'మ్యాన్‌పవర్ మిస్టరీ'..

### మిగిలిన 30 మంది ఎక్కడ...? షార్టేజ్ ఉంటే పెనాల్టీ ఏది...?

**(ప్రజా సీమ) :**



మణుగూరు సింగరేణి ఎస్ఎంఎస్/ఎస్ఎంఈ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ మ్యాన్‌పవర్ వ్యవహారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. వర్క్ ఆర్డర్‌లో 100 మంది.. క్షేత్రస్థాయిలో 70 మందేనా? 30 మంది కార్మికుల కొరత ఉన్నా కాంట్రాక్టర్ బిల్లులు పూర్తిగా చెల్లించారా? చెల్లించి ఉంటే ఏ ప్రాతిపదికన? అనే ప్రశ్నలు సింగరేణి వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రామగుండంకు చెందిన M/s Sri Sai Constructions & Job Works సంస్థకు జారీ చేసిన వర్క్ ఆర్డర్ నెం. 7600 010280పై సామాజిక సేవకులు కర్నే బాబురావు ప్రశ్నల వర్షం కురిపిం చారు. ఈ మేరకు శనివారం ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్. భాస్కర్ రావును కలిసి వినతి పత్రం అందజేశారు.వర్క్ ఆర్డర్ ప్రకారం రోజువారీ అవసరమైన మ్యాన్‌పవర్ ఎంత? వాస్తవంగా విధులకు హాజరైన కార్మికుల సంఖ్య ఎంత? జూన్, జూలై, ఆగస్టు నెలల్లో ఎంత మ్యాన్‌పవర్ షార్టేజ్ నమోదైంది? అనే పూర్తి వివరాలను వెల్లడించాలని కోరారు.ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. నిర్దేశిత మ్యాన్‌పవర్ కంటే తక్కువ మంది పనిచేసినట్లయితే కాంట్రాక్టర్‌పై నిబంధనల ప్రకారం పెనాల్టీ విధించారా? విధించి ఉంటే ఎంత మొత్తం బిల్లుల నుంచి రికవరీ చేశారు? పెనాల్టీ విధించకపోతే ఎందుకు విధించలేదు? ఆ నిర్ణయానికి బాధ్యులు ఎవరు? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఒకవేళ పెనాల్టీ మినహాయించి ఉంటే సంబంధిత ప్లాంట్ ఇన్‌చార్జ్ సర్టిఫికేషన్, ఏరియా జీఎం ఆమోదం, ఫైల్ నోటింగ్స్ తదితర రికార్డులను పరిశీలించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. మే నుంచి ఆగస్టు వరకు కాంట్రాక్టర్‌కు చెల్లించిన బిల్లులు, వాటిని పరిశీలించి పాస్ చేసిన అధికారుల వివరాలను కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా గత 90 రోజుల మస్టర్ రోల్స్, అటెండెన్స్ రికార్డులు, వేతన చెల్లింపులు, బ్యాంక్ పేమెంట్ ప్రూఫ్‌లు, సీఎంపీఎఫ్ చలాన్లు పరిశీలిస్తే అసలు మ్యాన్‌పవర్ ఎంత అనేది తేలుతుందని కర్నే బాబురావు పేర్కొన్నారు.100 మంది పేరుతో బిల్లులు.. 70 మందితోనే పని జరిగిందా? మిగిలిన 30 మంది కార్మికుల లెక్క ఏమిటి? అన్న ప్రశ్నలకు రికార్డులే సమాధానం చెప్పాల్సి ఉందన్నారు.సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన ప్రతి రూపాయి ప్రజాధనంతో ముడిపడి ఉన్నందున మ్యాన్‌పవర్, హాజరు, బిల్లులు, పెనాల్టీల విషయంలో పూర్తి పారదర్శకత అవసరమని కర్నే బాబురావు అన్నారు. కోరిన వివరాలు సకాలంలో అందకపోతే సింగరేణి విజిలెన్స్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులను ఆశ్రయించి పూర్తి స్థాయి విచారణ కోరనున్నట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

### గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.. --పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ వంగా గీత

**కాకినాడ జిల్లా ప్రజా సీమ**

పిఠాపురం: స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. శనివారం పిఠాపురం మున్సిపల్ కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్త విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.వైఎస్సార్‌సీపీ పిఠాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ వంగా గీతా విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణరాజు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని సూచించారు.అనంతరం వైఎస్సార్‌సీపీలో వివిధ పార్టీ పదవులు పొందిన వారికి నాయకులు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పిఠాపురంలో విద్యుత్ ఘాతానికి ఆవు మృతి

**కాకినాడ జిల్లాప్రజా సీమ**



పిఠాపురం డివైడర్ విద్యుత్ స్తంభం వద్ద విషాదం.. అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలుపిఠాపురం: పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ ఎదురుగా ప్రధాన రహదారి మధ్యనున్న డివైడర్ వద్ద విద్యుత్ ఘాతం చోటుచేసుకుంది. డివైడర్‌పై ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభానికి విద్యుత్ సరఫరా లీక్ కావడంతో అటుగా వచ్చిన ఓ ఆవు స్తంభాన్ని తాకింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.

ప్రధాన రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం నుంచి విద్యుత్ లీకేజీ కావడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో ప్రజలు, వాహనదారుల రాకపోకలు అధికంగా ఉంటాయని, విద్యుత్ లీకేజీని వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టకపోతే మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డివైడర్‌లోని విద్యుత్ స్తంభాలను పరిశీలించి ప్రమాదకర పరిస్థితులను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## ,గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి.

### వినాయక నవరాత్రి ఉత్సవాల మండపాల వద్ద నియమ, నిబంధనలు పాటించాలి.

### మల్యాల సిఐ మాదాసు రాజ్ కుమార్.

**(ప్రజా సీమ) :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని, వినాయక నవరాత్రి ఉత్సవాల మండపాల వద్ద నియమ, నిబంధనలు పాటించాలని మల్యాల సిఐ మాదాసు రాజ్ కుమార్ ప్రజలకు సూచించారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవ మండపాల నిర్వాహకులతో, ప్రజా ప్రతినిధులతో, యువతతో శనివారం ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మల్యాల సిఐ రాజ్ కుమార్ శాంతియుత సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా సీఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ...**

ప్రజలందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఉత్సవ నిర్వాహకులు ప్రతి మండపాల యొక్క వివరాలను ఆన్లైన్ చేసి, పోలీస్ స్టేషన్లో వివరాలను సమర్పించాలని తెలిపారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని, విద్యుత్ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, నిమర్జనం రోజున ఎలాంటి గొడవలకు పాల్పడకూడదని, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని మల్యాల సీఐ హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజా ప్రతినిధులు, యువత చొరవ తీసుకోవాలని, శాంతి భద్రతల విషయంలో గణేష్ నవరాత్రి మండపాల నిర్వాహకులు, ప్రజలు, యువత పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా సిఐ కోరారు. గణేష్ నిమర్జనం సందర్భంగా ఈత వచ్చిన వారే నిమర్జనంలో పాల్గొనాలని మల్యాల సిఐ రాజ్ కుమార్ సూచించారు. శాంతియుత సమావేశంలో పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్, పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆయా గ్రామాల సర్పంచులు, యువత మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్, ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్స్పెక్టర్ బాలు నాయక్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచులు ఒరుగల అరుణ - శ్రీనివాస్, వెల్మ బలరాం రెడ్డి, మ్యాక సుధాకర్ రెడ్డి, పులి రాజేశం, జీలా రాకేష్ యాదవ్, మోకెనపల్లి గోపాల్, కేశవేణి కుమార్, రాచకొండ ఆనంద్, ఉప సర్పంచులు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, బత్తుల ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల మల్లయ్య, కుంటాల శ్రీనివాస్, చిన్న తిరుపతి, పూసాల తిరుపతి తడగొండ రాజు, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, శ్రీనివాస్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం.

**(ప్రజా సీమ) :.**

అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం అని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి అన్నారు.8వ కాలనీ 18 డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ . మరియు మేయర్ మహంకాళి స్వామి ఆదేశాల మేరకు శనివారం 18వ డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించబడును. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, చేయూత వంటి పథకాలను అమలు చేస్తోంది. ఈ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుల కుటుంబానికి చేరేలా కాంగ్రెస్ పార్టీ గడపగడపకు వస్తోంది.ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమం ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని.. ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమం, అభివృద్ధి, సేవే లక్ష్యంగా శ్రమిస్తున్న ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి నాయకత్వం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్. జక్కుల దామోదర్. పోగుల వీరారెడ్డి. మోత్కు అవినాష్. మారం కుమార్ యాదవ్. మార్కరాజు . ఇరికి మహేష్ . పరకాల ప్రశాంత్ . బూర్ల సంపత్. నాగవెల్లి శంకర్ . మరియు డివిజన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఓయోపై పోలీసుల తనిఖీలు

**(ప్రజా సీమ) ::**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔషాపూర్‌లో శ్రీనిధి రిసార్ట్స్ సమీపంలోని ఓఆర్ఆర్ రెసిడెన్సీ ఓయోపై శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కస్టమర్ల ఎంట్రీ--ఎగ్జిట్ రిజిస్టర్, గుర్తింపు పత్రాల వివరాలు, లావాదేవీల రసీదు పుస్తకం, టారిఫ్ రేట్ లిస్ట్ నిర్వహణలో నిబంధనలు పాటించలేదని పోలీసులు తెలిపారు.అలాగే జీహెచ్ఎంసీ అనుమతి, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్ వివరాలను తనిఖీ కోసం సమర్పించలేదని పేర్కొన్నారు. తనిఖీలో లభించిన రిజిస్టర్, నోట్‌బుక్‌ను తదుపరి విచారణ కోసం స్వాధీనం చేసుకున్నామని, యజమాని, నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఘట్కేసర్ పోలీసులు తెలిపారు

# నా సినిమాలను నేను చూడలేను



ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె 'వైబ్' అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు 'బట్వారా 1947' చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. 'వైబ్'లో ఆమె 'మేడమ్ హెచ్' అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు 'ఇంపాస్టర్ సింద్రోమ్' అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది. ఇన్ని ఏళ్ల అనుభవం ఉన్నా, ప్రతి కొత్త పాత్ర చేసేటప్పుడు 'చేయగలనా, లేదా?' అనే సందేహం తనకూ వస్తుందని ఆమె చెప్పింది. "నేను నా సినిమాలను స్క్రీన్ పై ఎప్పుడూ చూడలేను. థియేటర్‌లో కూర్చోవడం చాలా ఇబ్బందిగా ఉంటుంది. సినిమా చూస్తున్నంతసేపు ఈ సీన్ ఇంకా బాగా చేసి ఉంటే బాగుండేది అనే ఆలోచనే వస్తుంది" అని ప్రీతి వెల్లడించింది.

# నవ్వులు పూయిస్తున్న 'ఆదర్శ కుటుంబం' టీజర్




వెండితెరపై కుటుంబ కథా చిత్రాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన విక్టరీ వెంకటేష్ , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో తెరకెక్కిన మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'ఆదర్శ కుటుంబం'. మొదటి నుంచి సినీ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తున్న ఈ చిత్రం నుంచి ఎట్టకేలకు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూసిన టీజర్ అధికారికంగా విడుదలైంది. తొలుత ప్రకటించిన సమయానికి కాస్త ఆలస్యమైనప్పటికీ చిత్ర బృందం రీ-షెడ్యూల్ చేసిన సమయానికి టీజర్‌ను యూట్యూబ్ వేదికగా విడుదల చేసి అభిమానులకు పసందైన వినోదాన్ని పంచింది. తాజాగా విడుదలైన 'ఆదర్శ కుటుంబం' టీజర్ ఆద్యంతం ఆహ్లాదకరమైన వినోదం, ఆకట్టుకునే భావోద్వేగాలతో సాగింది. విక్టరీ వెంకటేష్ మార్క్ సహజ నటన, టైమింగ్‌తో పలికించిన సంభాషణలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు త్రివిక్రమ్ తనదైన శైలి చమత్కారమైన డైలాగ్స్, కుటుంబ బంధాల ప్రాధాన్యతను చాటే సన్నివేశాలతో మరోసారి మ్యాజిక్ చేశారు. వెంకీలోని ఫ్యామిలీ మ్యాన్ ఇమేజ్‌ను, త్రివిక్రమ్ రాతలోని పదునును సరిగ్గా మేళవించి ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మలిచినట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. డబ్బుకి సబ్బుకి ఓ పోలికుంది... మొదటిది చూస్తుండగానే కరిగిపోద్ది, రెండో ఆలోచించేలోపే అరిగిపోద్ది, అడుక్కునేవాళ్లకైనా ఆదివారం ఉంటుంది గానీ ఈ అప్పులోళ్లకి ఉండదు' అనే డైలాగ్స్ త్రివిక్రమ్ మార్క్‌ని చూపిస్తున్నాయి. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండటంతో మొదటి నుంచే ఈ జోడీపై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి ఉంది. టీజర్‌లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వెంకటేష్‌తో ఆమె మధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఫ్రెష్‌గా ఉండటంతో పాటు ఆమె పాత్రకు కూడా కథలో బలమైన ప్రాధాన్యత ఉన్నట్లు విజువల్స్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పటివరకు సినిమా నేపథ్యంపై పూర్తి గోప్యత పాటించిన చిత్ర బృందం.. ఈ టీజర్ ద్వారా కథా వాతావరణాన్ని, పాత్రల స్వభావాన్ని పరిచయం చేస్తూ అంచనాలను ఒక్కసారిగా రెట్టింపు చేసింది. ఫ్యామిలీ ఫన్, ఎమోషన్స్‌తో పాటు క్రైమ్ అంశాలు కూడా ఈ కథలో జోడించినట్లుగా టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. మరోవైపు ఈ మూవీ రిలీజ్ వాయిదా అంటూ జరుగుతోన్న ప్రచారానికి మేకర్స్ మరోసారి చెక్ పెట్టారు. 'ఆదర్శ కుటుంబం' అక్టోబర్ 2నే థియేటర్లలోకి రానుందని టీజర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.

# లోకేశ్ కనగరాజ్ ఔట్.. అమీర్ ఖాన్ సూపర్ హీరో ఫిల్మ్‌పై క్రేజీ టాక్



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు లోకేశ్ కనగరాజ్. ఈ మల్టీ టాలెంటెడ్ డైరెక్టర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమీర్ ఖాన్‌తో ఓ సూపర్ హీరో ఫిల్మ్ సినిమా చేసేందుకు ప్లాన్ చేశాడు. అయితే సృజనాత్మక విభేదాల కారణంగా ఈ ప్రాజెక్ట్ వర్కవుట్ కాలేదు. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఆసక్తికర వార్త నెట్టింట రౌండప్ చేస్తూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. అమీర్ ఖాన్ మరో దర్శకుడితో సూపర్ హీరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడట. అమీర్ ఖాన్ ప్రస్తుతం పాపులర్ ప్రొడ్యూసర్ సాజిత్ నడియావాలాతో చర్చలు కొనసాగిస్తున్నాడని బాలీవుడ్ హంగామా కథనంలో రాసుకొచ్చింది. పా, చుప్, ప్యాడ్‌మ్యాన్ లాంటి సినిమాలు తెరకెక్కించిన ఆర్ బాల్కీ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాడు. ప్రాథమిక దశలో ఉన్న ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ చురుకుగా కొనసాగుతుందని ఇన్‌సైడ్ టాక్. ఒక్కసారి ఫైనల్ స్క్రిప్ట్ రెడీ అయితే అమీర్ ఖాన్ అధికారికంగా సైన్ చేయనున్నాడని టాక్ నడుస్తోంది. ఇదే నిజమైతే అభిమానులకు పండగే అన్నమాట. ప్రస్తుతం అమీర్ ఖాన్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. 1952 ఇండియా-పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రాబోతుంది. అశుతోష్ గోవారికర్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.

# తెలుగులోకి 'హనుమాన్ అంశ్'




రూ. 2 కోట్లతో తీసిన సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా కలెక్ట్ చేసిందంటే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. అది కూడా ఎలాంటి స్టార్ కాస్ట్, ప్రమోషన్లు, అంచనాలు లేకుండా సైలెంట్ బాలీవుడ్ లో రిలీజ్ అయిన ఓ చిన్న సినిమా గురించి ఇప్పుడు యావత్ దేశం మొత్తం మాట్లాడుకుంటుంది. అదే "హనుమాన్ అంశ్" చిత్రం.. ఈ సినిమాను ఇంతలా ఆదరించడానికి గల కారణం ఏంటి..? అని అనుకుంటున్నారా..? ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవితం ఆధారంగా ఈ సినిమా రూపొందింది. కేవలం ప్రేక్షకుల మౌత్ టాక్ తో పుంజుకుని ఇప్పుడు ఏకంగా రూ. 150 కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. అయితే ఇప్పుడు ఈ మూవీ తెలుగులోనూ రాబోతోంది. టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హనుమాన్ అంశ్ సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. త్రివిక్రమ్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18 న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేయనుంది. నీమ్ కరోలి బాబా భక్తుల భావోద్వేగాలను, ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను అద్భుతంగా ఆవిష్కరించిన ఈ ఆధ్యాత్మిక సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా ఎంతగానో ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. భక్తి రస చిత్రాలను ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ముందుంటారు. ఆ కారణంతోనే ఈ సినిమాను తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఇక హనుమాన్ అంశ్ చిత్రానికి విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించారు. అలాగే ఈ చిత్రంలో శోభినావ్ సత్య, విహాన్ శెడ్గే ప్రధాన పాత్రల్లో నటించారు.

# తెలుగు ప్రేక్షకుల ప్రేమే మా గెలుపు: 'మండాడి' ఘనవిజయంపై కృతజ్ఞతలు తెలిపిన సూరి, సుహాస్




ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై దర్శకుడు మదిమారన్ పుగళేంది అద్భుతమైన కంటెంట్‌తో తెరకెక్కించిన చిత్రం 'మండాడి'. సూరి, సుహాస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ విలక్షణమైన చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ద్వారా సెప్టెంబర్ 10న ఎంతో ప్రతిష్టాత్మకంగా విడుదల చేశారు. చిత్రం విడుదలైన మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించడమే కాకుండా, రోజురోజుకూ కలెక్షన్ల పరంగా అద్భుతమైన జోరును ప్రదర్శిస్తోంది. ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష ఆదరణను పురస్కరించుకుని చిత్ర బృందం శనివారం నాడు హైదరాబాద్‌లో 'యునానిమస్ బ్లాక్ బస్టర్ సెలెబ్రేషన్స్' వేడుకను ఎంతో వైభవంగా నిర్వహించింది. ఈ విజయోత్సవ సభలో పాల్గొన్న చిత్ర యూనిట్ సభ్యులు ఈ సక్సెస్‌పై తమ తీవ్ర సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఆదరిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ పటాలు పరిశీలించండి. ఈ కార్యక్రమంలో కథానాయకుడు సూరి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటారని, 'మండాడి' చిత్రాన్ని ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ చేసినందుకు వారికి శతకోటి వందనాలు అని అన్నారు. మైత్రి సంస్థకు చెందిన నవీన్, రవి గారలు సినిమా విడుదలకు రెండు రోజుల ముందే డిస్ట్రిబ్యూషన్ ప్రింట్ చూసి ఖచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని భరోసా ఇచ్చారని, వారి నమ్మకం ఈ రోజు నిజమైందని తెలిపారు. ఈ పయనం లో తనతో పాటు ప్రయాణించిన సహనటుడు, తమ్ముడు సుహాస్‌కు, అలాగే తమిళంతో పాటు తెలుగులోనూ ఇంతటి ఘనవిజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ సూరి కృతజ్ఞతలు తెలిపారు. మరో కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నటించడం ఎంతో గర్వంగా ఉందన్న భావనను వ్యక్తం చేశారు. సూరి అన్నతో కలిసి నటించడం గొప్ప అనుభవమని, షూటింగ్ సమయంలో పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూటర్స్ నవీన్ గారు సినిమా చూసిన వెంటనే థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని చెప్పారని గుర్తుచేసుకున్నారు. మహిమా నంబియార్, రవీంద్ర విజయ్ ల పాత్రలతో పాటు చిత్రంలోని ప్రతి సన్నివేశాన్ని ప్రేక్షకులు ఎంతో ఆస్వాదిస్తున్నారని, ఈ ప్రాజెక్ట్‌లో అవకాశం ఇచ్చిన దర్శకుడు మదిమారన్, నిర్మాత ఎల్రెడ్ కుమార్‌లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైత్రి సంస్థ ప్రతినిధులు నవీన్, రవి, శశి గారలు మాట్లాడుతూ, ఈ సినిమా బిజినెస్ కట్ ఎనిమిది నెలల క్రితమే చూసి హక్కులను దక్కించుకున్నామని, తాము పెట్టుకున్న నమ్మకాన్ని ప్రేక్షకులు నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. క్లైమాక్స్ బోట్ సీక్వెన్స్, సూరి-సుహాస్‌ల నటన థియేటర్లలో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, తొలి రోజు కంటే రెండో రోజు కలెక్షన్లు మరింత పెరిగాయని వివరించారు. డిమాండ్‌కు అనుగుణంగా మూడో రోజు దాదాపు వంద స్క్రీన్లను పెంచామని, పంపిణీదారులు అందరూ ఎంతో లాభాలతో సంతోషంగా ఉన్నారని వెల్లడించారు. నిర్మాత ఎల్రెడ్ కుమార్, దర్శకుడు మదిమారన్ పుగళేంది, నటి మహిమా నంబియార్ మరియు నటుడు రవీంద్ర విజయ్ మాట్లాడుతూ, మంచి సినిమాకు సరిహద్దులు, భాషా బేధాలు ఉండవని తెలుగు ప్రేక్షకులు మరోసారి నిరూపించారని వ్యాఖ్యానించారు. పూర్వంలో వచ్చిన 'రంగం' చిత్రంలాగే ఈ 'మండాడి' చిత్రం కూడా మైలురాయిగా నిలుస్తుందని, సాంకేతిక బృందం పీటర్ హెయిన్ సమకూర్చిన యాక్షన్ సీక్వెన్స్ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయని కొనియాడారు. ముమ్ముందు రోజుల్లో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మరిన్ని సంచలన రికార్డులు సృష్టిస్తుందని చిత్ర యూనిట్ ఆశాభావం వ్యక్తం చేసింది.

# కొత్త సినీ యుగానికి శ్రీకారం శ్రీమద్భాగవతం




సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ భారతీయ సినిమా ప్రపంచంలో ఒక నూతన శకానికి శ్రీకారం చుడుతోంది. ఒకప్పుడు 'రామాయణ్', 'శ్రీ కృష్ణ' వంటి అజరామరమైన దృశ్య కావ్యాలతో కోట్లాది మంది భారతీయుల ఇళ్లల్లో, హృదయాల్లో భక్తిపరవశాన్ని నింపిన రామానంద్ సాగర్ కుటుంబం.. ఇప్పుడు అదే ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని వెండితెరపై అత్యంత వైభవంగా ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. భారతీయ పురాణ చరిత్రలోనే అత్యంత విస్తృతమైన కథా సముద్రం 'శ్రీమద్భాగవతం'. ఈ పవిత్ర గాథను కేవలం రెండు మూడేళ్ల వ్యవధిలో లేదా ఒకే సినిమాలో చూపించడం సాధ్యం కాదు. అందుకే దీనిని ఒక భారీ సినిమాటిక్ యూనివర్స్‌గా మలచి, మొత్తం ఏడు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ ఆధ్యాత్మిక మహాగాథలో తొలి అడుగుగా 'శ్రీమద్భాగవతం: పార్ట్ వన్ - విష్ణురథ' రూపుదిద్దుకుంటోంది. దివంగత రామానంద్ సాగర్ వారసత్వపు బాధ్యతలను ఆయన మనవళ్లు ఆకాశ్ సాగర్ చోప్రా, అమృత్ సాగర్ తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. '1971' చిత్రంతో జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని అందుకున్న అమృత్ సాగర్, అనుభవజ్ఞుడైన ఆకాశ్ సాగర్‌తో కలిసి ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పాత తరం భావోద్వేగాలను, భక్తి శ్రద్ధలను కాపాడుతూనే.. నేటి తరం ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఆధునిక సినిమాటిక్ శైలిలో ఈ కథను మలుస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ రామోజీ ఫిల్మ్ సిటీలో వైభవంగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ కోసం అత్యంత భారీ సెట్లు, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాచీన పౌరాణిక ప్రపంచాన్ని విజువల్ వండర్‌గా మార్చేందుకు అంతర్జాతీయ సాంకేతిక నిపుణులు భాగస్వాములవుతున్నారు. వంటి ప్రపంచ ప్రసిద్ధ చిత్రాలు, సిరీస్‌లకు పనిచేసిన ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ నిపుణుడు క్లైడ్ ఎడ్వర్డ్స్ ఈ చిత్రానికి పనిచేస్తుండటం విశేషం. కేవలం గ్రాఫిక్స్ కోసమే కాకుండా, కథలోని ఆధ్యాత్మిక లోతును, సాంస్కృతిక మూలాలను చెడగొట్టకుండా అత్యాధునిక సాంకేతికతతో దృశ్య రూపం ఇస్తున్నారు. ఇది కేవలం మరొక భక్తి చిత్రం కాదు, సాంస్కృతిక మూలాలు, కుటుంబ వారసత్వం, ఆధునిక సాంకేతికత , భారీ నిర్మాణం కలగలిసిన ఒక అరుదైన సినీ ప్రయోగం. మన ప్రాచీన పురాణ వైభవాన్ని నేటి ఆధునిక తరానికి వారి భాషలోనే, అంతర్జాతీయ ప్రమాణాలతో అందించడమే లక్ష్యంగా 'విష్ణురథ' థియేటర్లలోకి రాబోతోంది. రామాయణంతో మొదలైన సాగర్ కుటుంబ పయనం.. ఇప్పుడు 'శ్రీమద్భాగవతం'తో భారతీయ వెండితెరపై ఒక నూతన విజువల్ వండర్‌కు తెరదీస్తోంది.

# స్పై డ్రామాతో సీక్రెట్ సోల్జర్..

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'సీక్రెట్ సోల్జర్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘుబాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. 'చైనా పీస్'గా మొదలైన ప్రయాణం 'సీక్రెట్ సోల్జర్'గా ఎలా మారింది అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'చైనా పీస్' పేరుతోనే టీజర్ రిలీజ్ చేశాను. అలాగే రెండు పాటలు కూడా విడుదల చేశాను. అదే పేరుతో చాలా మార్కెటింగ్ చేశాం. మార్చిలో సినిమా రిలీజ్ చేద్దామని సెన్సార్‌కు పంపించాను. సెన్సార్ నుంచి అభ్యంతరాలు వచ్చాయి. రివ్యూ కమిటీలు, ఈబీసీ చైర్మన్, మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ అఫైర్స్.. ఇలా అన్ని స్థాయిలు దాటుకుని లిస్టు పంపించారు. అందులో మొదటి పాయింట్.. టైటిల్ 'చైనా పీస్' ఉండకూడదు. ఈ కథ ఆలోచన, ఉద్దేశంతో ఆలోచించుకుని 'సీక్రెట్ సోల్జర్' అయితే బాగుంటుందని ఆ టైటిల్ పెట్టాం. సెన్సార్‌లో దాదాపు 8 నెలలు ఈ సినిమా ఉన్నప్పటికీ, మేం ఏ ఆలోచనతో సినిమా తీశామో.. ఆ ఆలోచన విషయంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు. మా డైరెక్టర్ విశ్వనాథ్ గారు చాలా కష్టపడ్డారు. కంటెంట్ విషయంలో తగ్గించడానికి ఎక్కడా కూడా రాజీ పడలేదు. విజువల్స్ పరంగా చాలా చిన్న కట్స్ మాత్రమే వచ్చాయి. ఇది స్పై డ్రామా. ఇందులో స్పై యాక్షన్ కూడా చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఇండియా కి సంబధించిన ఓ కీలక ఇన్ఫర్మేషన్ లీక్ అయింది. ఆ సంఘటనకి నెల్లూరులో చాలా సాదాసీదాగా బతికే ఇద్దరు కుర్రాళ్లకి లింక్ ఏమిటి? ఆ సమస్యను పరిష్కరించగలిగారా లేదా? అనేది ఒక లైన్. ఫస్ట్ హాఫ్ లో ఫ్రెండ్‌షిప్ ఎమోషన్స్ చాలా బాగుంటాయి. మా ఇద్దరి క్యారెక్టర్స్ ఈ వరల్డ్‌లోకి ఎలా వచ్చాయి అనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. మంచి హ్యూమర్, ట్విస్టులు ఉంటాయి. ఫైనల్‌గా సినిమా ఒక మంచి ఫ్రెండ్‌షిప్ కథగా కూడా ఉంటుంది. స్నేహం, దేశభక్తి.. ఈ రెండు ఎమోషన్స్‌తో ఇప్పటివరకు చాలా తక్కువ సినిమాలు వచ్చాయి. ఇందులో అలాంటి ఒక కొత్త ఎమోషన్‌ను ఆడియన్స్ చూడబోతున్నారు. కచ్చితంగా ఈ సినిమాతో మమ్మల్ని గుర్తుపెట్టుకుంటారు అని చెప్పుకొచ్చారు.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: